**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ వి.రామ సుబ్రమణియన్**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి కుమారి జె. ఉమాదేవి**

**ఆర్.సి.నెంబర్. 1/2007**

**తీర్పు:(గౌరవ న్యాయమూర్తి శ్రీ.వి.రామ సుబ్రమణియన్ గారిచే వివరించబడెను)**

మదింపుదారుని కోరికపై ఉన్నత న్యాయస్థానము వారు ఈ క్రింది ప్రశ్నలను ట్రిబ్యునల్ కు సూచించవలసినదిగా ఆదేశించిరి:–

1. వాస్తవ సంగతులు, పరిస్థితుల దృష్ట్యా, కర్మాగారమునకు దగ్గరగా నున్న అప్పీలుదారుని గనులలో ఉపయోగించిన చమురు పదార్ధములు ఆమోదించబడిన భూమి నమూనాతో కలపబడి నట్టివి, సెంట్రల్ ఎక్సైజ్ రూల్స్, 1944లోని రూల్ 57 క్యూ ప్రకారము మొద్వట్ క్రెడిట్ మంజూరు చేయుటకు ములాపదార్ధముగా పరిగణించబడవని ట్రిబ్యునల్ తీర్మానము చేయుట చట్టరీత్యా సరియైనదేనా?

2. వాస్తవ సంగతులు, పరిస్థితుల దృష్ట్యా, సిమెంట్ ఉత్పత్తికి తప్పని సరిగా ఉన్నట్టి గనులు, కర్మాగారములోని భాగముగా లెక్కించారని, అందువలన సెంట్రల్ ఎక్సైజ్ రూల్స్, 1944లోని నిబంధన 57క్యూ ప్రకారము, మూల పదార్ధముపై చెల్లించిన పన్నును మోడవత్ క్రెడిట్ గా అనుమతించరని, ట్రిబ్యునల్ తీర్మానించుట చట్ట రీత్యా సరియైనదేనా?

3. వాస్తవ సంగతులు,పరిస్థితుల దృష్ట్యా, సున్నపురాయిని తోలుచుట, సిమెంట్ తయారీకి తప్పని సరిగా జత చేసిననూ కూడా, చమురు పదార్ధములు గనులలో

ఉపయోగించుచున్నారన్న కారణముతో చమురు పదార్థములకు గాను చెల్లించిన పన్నును మోడ్వట్ క్రెడిట్ గా అనుమతించరని ట్రిబ్యునల్ స్థిరపరచుట చట్టరీత్యా సరియైనదేనా?

4. వాస్తవ సంగతులు, పరిస్థితుల దృష్ట్యా, సెంట్రల్ ఎక్సైజ్ చట్టములోని విభాగము 2(సి) ప్రకారము సిమెంట్ ఉత్పత్తికి తప్పని సరిగా ఉన్నట్టి గనులు, కర్మాగారములోని భాగముగా లెక్కించరనెడి కారణముతో ఉపయోగించిన పెట్టుబడిపై కట్టిన పన్ను లేక, సెంట్రల్ ఎక్సైజ్ నిబంధనలు, 1944 రూల్ 57-ఏ క్రింద పూర్తిగా తయారు చేయబడిన వస్తువులకు సంబంధముగా కట్టిన పన్ను మోడ్వట్ క్రెడిటుగా అనుమతించరని ట్రిబ్యునల్ తీర్మానించుట సరియైనదేనా?

5. వాస్తవ సంగతులు పరిస్థితుల దృష్ట్యా, సెంట్రల్ ఎక్సైజ్ చట్టము 1944 లోని సెక్షన్ 2(1) యొక్క ఉద్దేశము ప్రకారము సిమెంట్ తయారీ విధానము గనుల నుండి సున్నపురాయిని త్రవ్వెడి దశ నుండి ఆరంభించినదని చెప్పదగునా?

2. పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పిన విషయమును డిపార్ట్మెంట్ తరపు న్యాయవాది వ్యతిరేకించలేదు. విక్రమ్ సిమెంట్ వర్సెస్ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ఇండోర్, కేసులో సుప్రీం కోర్టు వారిచ్చిన తీర్పుపైన ఆధారపడియూ, 2006 (197) ఈ.ఎల్.టి. 145(ఎస్.సి) లో నివేదించబడిన మరికొంత వివరణ పైన ఆధారపడియూ, ఈ కోర్టు వారు, సూచించబడిన ప్రశ్నలకు సి.ఇ.ఆర్.సి. సంఖ్యలు. 20 మరియు 21/2002లో సమాధానము లిచ్చిరి.

3. ఆ ప్రకారముగా చట్టపరమైన ప్రశ్నలు మదింపుదారునికి అనుకూలముగా పరిష్కరించబడెను. తగిన ఉత్తర్వుల కొరకు కేసును కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ వారికి త్రిప్పి

పంపడమైనది. ఆ ప్రకారముగా రెఫరెన్స్ పరిష్కరించబడెను.

4. ఆ క్రమములో, ఇతర దరఖాస్తులు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడతాయి. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

.....

-------------------------------

**న్యాయమూర్తి, వి.రామ సుబ్రమణియన్**

--------------------------------------..

**న్యాయమూర్తి, జె. ఉమా దేవి**

**2 ఫిబ్రవరి ,2017**

---

[1] 2006 (194) ఇఎల్ టి 3 (ఎస్ సి )